# Gramin Krishi Mausam Sewa

District Level Agromet Advisory Bulletin
Acharya N.G. Ranga Agriculture University
Lam, Guntur, Andhra Pradesh
(Project Sponsored by IMD, Ministry of Earth Sciences, Govt. of India)

# Agromet Advisory Bulletin

**Date : 22-09-2020**

**Weather Forecast of CHITTOOR(Andhra Pradesh) Issued On : 2020-09-22(Valid Till 08:30 IST of the next 5 days)**

| Date (y-m-d) | Rainfall (mm) | Tmax (°C) | Tmin (°C) | RH I (%) | RH II (%) | Wind Speed (kmph) | Wind Direction (Degree) | cloud cover (Octa) |
|---|---|---|---|---|---|---|---|---|
| 2020-09-23 | 2.0 | 31.0 | 21.0 | 79 | 54 | 19.0 | 248 | 6 |
| 2020-09-24 | 3.0 | 32.0 | 22.0 | 77 | 48 | 14.4 | 243 | 6 |
| 2020-09-25 | 6.0 | 32.0 | 23.0 | 84 | 51 | 10.5 | 225 | 7 |
| 2020-09-26 | 6.0 | 30.0 | 22.0 | 85 | 57 | 10.4 | 238 | 6 |
| 2020-09-27 | 6.0 | 31.0 | 23.0 | 81 | 57 | 11.0 | 288 | 7 |

## Weather Summary/Alert:

| |
|---|
| Cloudy weather with light rainfall may prevail in the upcoming 5 days with maximum temp of 30-32°C and minimum temperature of 21-23°C. |
| రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై ఉండి తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 30-32 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రతలు 21-23 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది. |

## General Advisory:

| |
|---|
| Farmers who are taking up paddy nurseries are advised to go for application of Carbofuron 3G granules in nurseries @ 160g/cent one week before transplanting. |
| వరి నాట్లు వేయబోయే రైతులు నారు పీకే వారం రోజుల ముందు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు సెంటు నారు మడికి 160 గ్రా. చొప్పున వెదజల్లుకోవాలి. |

## SMS Advisory:

| |
|---|
| In view of rain forecast farmers are advised to take up horse gram crop. |
| జిల్లాలో అక్కడక్కడ తేలికపాటి వర్ష సూచన ఉన్నందున రైతులు ఉలవ పంట విత్తుకొనవచ్చును. |

## Crop Specific Advisory:

| Crop(Varieties) | Crop Specific Advisory |
|---|---|
| GROUNDNUT | • The present weather conditions are favourable for leaf spot in groundnut. To control spray Propikonazole 1 ml/L of water. • The present weather conditions are favourable for leaf folder in late sown groundnut. To control spray chloripyriphos @ 2.5 ml. (or) quinalphos @ 2 ml. (or) novaluran @ 1 ml./L of water. • Farmers who are taking harvesting of groundnut should take care inside of the pod shell might have turned black colour (Pods which are to be used for sowing purpose should be dried under sun until the moisture content is 9%. Harvested produce should be stored in gunny bags which are treated with malathion @ 5-10 ml/lt. of water and dried under sun). |
| | |

| Crop(Varieties) | Crop Specific Advisory |
|---|---|
| | • ఆలస్యంగా విత్తి 70-80 రోజుల దశలో వున్న వేరుశనగ పంటలో ఆకుమచ్చ ఆశించే అవకాశం వుంది. నివారణగా ప్రోపికోనజోల్ 1 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చెయ్యాలి. • అక్కడక్కడా పొడి వాతావరణం వున్న చోట్ల ఆకుముడుత ఆశించే అవకాశం వుంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేదా) క్వినాల్ ఫాస్ 2 మి.లీ. (లేదా) నొవల్యురాన్ 1 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. • ప్రస్తుతం వేరుశనగ కోతలు చేపట్టే రైతులు పంట పక్వ దశ కాయ డొల్ల లోపలి బాగం నలుపుగా మారినపుడు కోయాలి. విత్తనం కొరకు వాడు కాయలను మధ్యాహ్నం వరకు నీడలో ఆరబెట్టి కాయలో తేమ శాతం 9% వరకు ఉండేలా చూడాలి. కాయలను నిల్వ చేసేందుకు గాను మలాథయాన్ 5-10 మి.లీ./లీ. నీటికి చొ.న. కలిపిన ద్రావణంలో గొనె సంచులను అరగంట ముంచి భాగుగా ఎండబెట్టి ఆ తరువాత ఈ గోనె సంచులలో నిల్వ చేసుకోవలెను. |
| GROUNDNUT | • The present weather conditions are favourable for stem rot in groundnut. To control spray hexaconazole @ 2 ml./L of water. |
| | • ఎక్కడైన మొదళ్ళు నల్లగా మారి కాండం కుళ్ళినట్లు కనిపించిన వెంటనే నీటిని తీసివేసి హెక్సాకొనజోల్ 2 మి.లీ./ లీ. నీటికి చొ.న. పిచికారి చెయ్యాలి. |
| RICE | • Farmers taking up transplanting of paddy are advised to leave the alley ways of 20 cm width for every 2m. • The present weather conditions are favourable for leaf folder in paddy. To control spray Chloripyriphos @ 2.5 ml (or) Cartaphydrochloride @ 2 g/L of water. |
| | • వరి నాట్లు వేసే రైతులు సుడి దోమ ఆశించకుండా ప్రతి 2 మీ. ఊడ్పుకి 20 సెం.మీ. కాలి బాటలు వదలి నాటుకోవాలి. • ప్రస్తుత వాతావరణం వరిలో ఆకుముడత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| RICE | • In view of the rains received during last week, in rice crop where lodging is happening farmers are advised to spray 5% salt solution to prevent germination of grains. • If the excess water is present in paddy fields, drain out the water immediately and if the crop is at booting stage apply 25kg urea and 15 kg MOP in excess. |
| | • జిల్లాలో గత వారం అధిక వర్షం కురిసి పక్వ దశ నుంచి కోత దశలో వుండి పొలాలపై నీటిలో పడిపోయిన వరి పంటలో, వెన్నులు తడిచేల 5% ద్రావణాన్ని ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేసుకొని మొలక రాకుండా చూడాలి. • నారు మడులు మరియు ఇతర దశలో వున్న పొలాల్లో నిలచిన నీటిని వెలుపలికి పంపి పంట చిరుపొట్ట దశలో ఉన్నట్లయితే ఎకరాకు 25 కిలోల యూరియ 15 కిలోల పొటాష్ ను అదనంగా వేసుకోవాలి. |
| FINGER MILLET | • The present weather conditions are favourable for blast in late sown finger millet. To control spray tricyclozole @ 0.5 g/L of water. |
| | • కొంత ఆలస్యంగా విత్తి కనిష్ట ఉష్ణోగ్రతలు తక్కువగా వున్న మండలాల్లో రాగి పంటలో అగ్గి తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా ట్రైసైక్లోజోల్ @ 0.5 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| TOMATO | • As there is possibility of heavy infestation of fruit fly in tomato, use methyl uzinol traps @ 6/acre and spray malathion @ 2 ml./L along with small quantity of jaggery. • If the fruit fly incidence is heavy apply spray poison bait of protein hydrolysate @ 10 g + malathion @ 2 ml./L of water along with jaggery. |
| | • టమోటలో పండు ఈగ కూడ అధికంగా ఆశించే అవకాశం వున్నందున మిథైల్ యుజనాల్ బుట్టలు ఎకరాకు 6 చొ.న అమర్చి మలథయాన్ 2 మి.లీ. మరియు కొంత బెల్లం లీటరు నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. పురుగు ఉధృతి అధికంగా వుండి ఆడ పండు ఈగ కూడ ఉన్నట్లయితే ప్రోటీన్ హైడ్రోలైసేట్ 10 గ్రా. మరియు మలతయాన్ 2 మి.లీ. కొంత బెల్లము లీటరు నీటికి చొ.న కలిపి పిచికారి చేసుకోవాలి. |

## Horticulture/vegetables Specific Advisory:

| Horticulture/vegetables (Varieties) | Horticulture/vegetables Specific Advisory |
|---|---|
| MANGO | • In mango anthracnose leaf spot, black band disease and gummosis are likely to occur. To control apply any copper based fungicides along with 1% bordeaux paste after pruning the stems. |
| | |

| Horticulture/vegetables (Varieties) | Horticulture/vegetables Specific Advisory |
|---|---|
| | • మామిడిలో ఆంత్రాక్నోస్ ఆకు మచ్చ తెగులు, బ్లాక్ బ్యాండ్ తెగులు మరియు బంక తెగులు అధికంగా ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా కొమ్మ కత్తిరింపులు చేపట్టి ఏదేని కాపర్ శిలీంద్ర నాశిని మందును 1% బోర్డో మిశ్రమంతో కలిపి వేసుకోవాలి. |
| CHILLI | • The present weather conditions are favourable for sucking pests in chilli. To control spray fipronil @ 2 ml. (or) spinosad @ 0.25 ml (or) dimethoate @ 2 ml./L of water. |
| | • మిరపలో రసం పీల్చు పురుగులు ఆశించడానికి అవకాశం వుంది. నివారణగా ఫిప్రోనిల్ 2 మి.లీ. (లేక) స్పైనోసాడ్ 0.25 మి.లీ. (లేక) డైమిథోయేట్ 2 మి.లీ./లీ. నీటికి చొ.న కలిపి పంటపై పిచికారి చేసుకోవాలి. |